షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1  సంచిక : 333  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  మంగళవారం 26 నవంబర్ 2024  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# రాష్ట్రంలో ఎవరైనా వ్యాపారం చేసుకోవచ్చు



- రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తా..
- రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దు
- అదానీ పెట్టుబడులపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం
- అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉంది
- అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు
- స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించ కూడదని తమ ప్రభుత్వం నిర్ణయించింది

**హైదరాబాద్**

ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించ కూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో - మిగతా3లో



## గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేస్తాం

- కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి
- బీసీ కులగణనపై డెడికేటెడ్ కమిషన్‌ను కలిసిన కవిత
- బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాంగంలో చట్ట సవరణలు చేయాలి
- 20 డిమాండ్లతో 35 పేజీల నివేదికను బూసాని వెంకశ్వరరావుకు అందజేత

**హైదరాబాద్**

బీసీలకు సంపూర్ణ న్యాయం చేయాలన్న డిమాండ్‌పై భవిష్యత్తులో గల్లీ నుంచి దిల్లీ వరకు పోరాటం చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాంగంలో చట్ట సవరణలు చేయాలని సూచించారు. హైదరాబాద్ సంక్షేమ భవన్‌లో బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రండ్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి కులగణన డెడికేటెడ్? కమిషన్ ఛైర్మన్? బూసాని వెంకటేశ్వరరావును - మిగతా3లో



## మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవిస్

- డిప్యూటీ సీఎంలుగా ఆ ఇద్దరు..
- ఏక్‌నాథ్ షిండే సీఎం కావడం వల్ల బీఎంసీ ఎన్నికల్లోనూ, ఇతర మున్సిపల్ ఎన్నికల్లోనూ లాభదాయకంగా ఉంటుంది
- మహారాష్ట్రలో ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములా మళ్లీ రిపీట్ కావచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## పెరిగిన రియల్ వ్యాపారం

- స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక
- అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయి
- రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు



**హైదరాబాద్**

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయని, రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు తెలిపింది. అక్టోబర్ నెలలో మొత్తం 5,985 రెసిడెన్షియల్ యూనిట్లు విక్రయించారు. రూ. 3,617 కోట్ల గృహాల అమ్మకాలు జరిగాయని సర్వే తెలిపింది. హైదరాబాద్ నగరంలో నివాస ప్రాపర్టీ లావాదేవీలలో ఏడాదికి 14 శాతం పెరుగుదల నమోదు అవుతున్నట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టు, సెప్టెంబరులో రియల్ ఎస్టేట్ అమ్మకాలు క్షీణించాయని, అయితే అక్టోబర్ బలమైన రికవరీ సాధించినట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టులో 27 శాతం, సెప్టెంబరులో 24 శాతం రియల్ ఎస్టేట్ విక్రయాలు క్షీణించాయి. అక్టోబర్‌లో 20 శాతం స్థిరాస్తి మార్కెట్ - మిగతా3లో



## రాజ్యసభలో గందరగోళం

- అదానీ వ్యవహారంపై చర్చకు పట్టుపట్టిన విపక్షాలు..
- అదానీ అవినీతి అంశంపై చర్చించాలని ఆయన పట్టుపట్టారు
- అదానీ అవినీతి అంశం దేశాన్ని ప్రభావితం చేస్తోంది
- అదానీకి ప్రధాని నరేంద్ర మోదీ మద్దతుగా నిలుస్తున్నారు

# హయత్ నగర్ సర్కిల్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు -మొద్దు నిద్రలో అధికారులు



**అక్రమ నిర్మాణాల వద్ద అందిన కాడికి దండుకుంటున్న చైన్ మెన్లు**

**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి నవంబరు 25**

హయత్ నగర్ సర్కిల్ లోని మన్సూరాబాద్ సహారా రోడ్ లో యదేచ్చగా కొనసాగుతున్న అనుమతి లేని సెల్లార్ అక్రమ నిర్మాణం సదురు నిర్మాణ దారుడు జి ప్లస్ టు అనుమతి తీసుకుని ఐదు అంతస్తులు అక్రమంగా యదేచ్చగా నిర్మిస్తున్నా అధికారుల దృష్టికి రాకపోవడం ఆశ్చర్యంగా ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. అలాగే నాగోల్ లోని మమతా నగర్ స్ట్రీట్ నెంబర్ 3 లో జి ప్లస్ టు అనుమతి తీసుకుని ఐదు అంతస్తులు నిర్మిస్తున్న మరో అక్రమ నిర్మాణ దారుడు. ఈ బడా అక్రమ నిర్మాణాలకు స్వయం గా కింది స్థాయి సిబ్బంది చైన్ మెన్లు సహకరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు ఇలాంటి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అంటున్నారు. పై అధికారులకు తెలియకుండా కిందిస్థాయి సిబ్బంది చైన్ మెన్లు అక్రమ నిర్మాణాల వద్ద భారీగా దండుకుంటున్నారని విమర్శిస్తున్నారు . ఒక మామూలు పేదవాడు చిన్న ఇల్లు నిర్మించుకుంటుంటే ఎలాంటి నోటీసు ఇవ్వకుండా హడావిడి గా వచ్చి జెసిబిలతో నేల మట్టం చేసే అధికారులకు బడా బాబుల అక్రమ నిర్మాణాలు కనబడవా అని, బడా బాబుల నిర్మాణాల జోలికి వెళ్ళరని అధికారుల ప్రతాపం మొత్తం మామూలు పేదవాడి మీదనే చూయిస్తారని స్థానిక ప్రజలు ఆగ్రహిస్తున్నారు అక్రమ నిర్మాణ దారుల వద్ద కింది స్థాయి సిబ్బంది చైన్ మెన్లు భారీగా దండుకొని వారికి బయట కలరు వేసుకొని లోపల పని చేసుకోండి అంటూ ఉచిత సలహాలు కూడా ఇస్తున్నారంటూ గుసగుసలాడుకుంటున్నారు. ఇంత పెద్ద భారీ అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారికి, కమిషనర్ కు తెలిసే జరుగుతున్నాయా లేక తెలియక జరుగుతున్నాయా అనేది ప్రశ్నార్థకం..? ఇప్పటికైనా కిందిస్థాయి సిబ్బంది చైన్ మెన్లు అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా అనుమతి లేని అక్రమ నిర్మాణాలను గుర్తించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి మునిసిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడకుండా అక్రమ నిర్మాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు





## పెండింగ్ బిల్లులు విడుదల

# చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి నవంబరు 25:** మెట్ పల్లి పట్టణంలోని ముస్లిం మైనారిటీ కి సంబంధించిన పలు అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అద్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను కోరారు. ఈ మేరకు హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో టీ పీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. మెట్ పల్లి పట్టణంలోని పేద ముస్లిం మైనారిటి షాదిఖానా 2005 కాంగ్రెస్ హయంలో మంజూరు అయినది కానీ ఇంత వరకు అభివృద్ధికి నోచుకోలేదని సగం పని జరిగి అసంపూర్ణంగా ఉన్నదని కాంట్రాక్టర్ కు బిల్లు రాకపోవడంతో నిర్మాణ పనులు జరగడం లేవని ఉర్దూ మీడియం హైస్కూల్ నిర్మాణం మధ్యలో నిలిచి పోయిందని ఉర్దూ మీడియం కు సంబంధించి బిల్లులు పెండింగ్ లో ఉండడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారని పెండింగ్ బిల్లులను మంజూరు చేసి ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రంలో కోరినట్లు పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కూన రాకేష్, గిరి, మహబూబ్, కాంగ్రెస్ పార్టీ ఖతార్ సెల్ అధ్యక్షుడు కారం మారుతి, గోరుమంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## టిటిడి బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి ని సత్కరించిన బొట్ల పరమేశ్వర్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 25:** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డిని సోమవారం ఆలేరు మాజీ జడ్పిటిసి హైకోర్టు అడ్వకేట్ బొట్ల పరమేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించి అభినందనలు తెలిపారు. తన మిత్రుడు నర్సిరెడ్డి టిటిడి బోర్డు మెంబర్ ను దక్కించుకోవడం పట్ల బొట్ల పరమేశ్వర్ ఆనందం వ్యక్తం చేశారు.




## డాక్టర్ వెన్నెల ను సన్మానించిన గడ్డం సిద్ధులు

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 25:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఎక్సైజ్ సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ గా డాక్టర్ వెన్నెల పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలేరు కళాకారుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం సిద్ధులు సోమవారం ఆమెను శాలువాతో సన్మానించి మెమొంటో అందజేసి అభినందనలు తెలియజేశారు.



## నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

**మార్కెట్ గేటుకు తాళం వేసి రైతుల ధర్నా**

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 25:** నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు చేపట్టడం లేదని సీపీఐ (ఎంఎల్ ) వరంగల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో రైతులు మార్కెట్ గేటుకు తాళం వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్ ) వరంగల్ జిల్లా నాయకులు మోడెం మల్లేశం మాట్లాడుతూ రైతులు మార్కెట్ లో ధాన్యం పోసి నెల రోజులు కావస్తున్నా ఇప్పటికీ కొనుగోళ్ళు చేపట్టడం లేదని విమర్శించారు.ధాన్యంలో తాలు మట్టి అని కుంటి సాకులు చెబుతూ బస్తాకు 3 కిలోల చొప్పున క్వింటాలు కి సుమారు 7 కిలోల చొప్పున తరుగు తీస్తామని అలా ఐతేనే కొనుగోలు చేస్తామని సెంటర్ నిర్వాహకులు మిల్లర్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకుందామంటే రైతును నిలువు దోపిడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చివరికి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ము కుందామనుకున్నా రైతుల ఆశలు అడియాశలు అవుతున్నాయన్నారు. దీనితో ప్రయివేటు వ్యాపారులకు తక్కువ ధరలకు తమ ధాన్యాన్ని రైతులు అమ్ముకునే పరిస్థితిని కల్పిస్తున్నారని విమర్శించారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం కొనుగోలు సెంటర్ లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి రైతుల నుండి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎలాంటి ఆంక్షలు లేకుండా కటింగ్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అక్కడికి వచ్చిన నర్సంపేట తహశీల్దార్ ని నిలదీశారు. దీంతో స్పందించిన తహశీల్దార్ సెంటర్ నిర్వాహకులను వ్యవసాయ శాఖ అధికారులను పిలిచి మాట్లాడి వెంటనే రైతులకు టోకెన్లు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రతాప రెడ్డి వెంకన్న రమేష్ పూలక్కా పద్మ అరుణ విజయ రాజన్న రవి రాములు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మదనా పురం మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తుండగా రేషన్ బియ్యం పట్టివేత

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 25:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం కేంద్రంలో బొలెరో వాహనాల్లో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఏపీ 21 టి డబ్ల్యూ 4117 వాహనంలో 55 సంచులు(25 క్వింటాళ్ల ) రేషన్ బియ్యంతో ఉన్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్ ను విచారించగా తన పేరు వెంకటేష్ అని తండ్రి పేరు చిన్న నరసన్న అని చెప్పడంతో వెంటనే లోడ్ తో ఉన్న వాహనాన్ని ఎస్సై శేఖర్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో తరలించారు. పేదలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని మండలంలోని పలు గ్రామాల్లో తక్కువ రేటుకు కొనుగోలు చేసి అక్రమ రవాణా కు పాల్పడుతున్నట్లు ముందస్తు సమాచారం అందిందని తెలిపారు. ఈ విషయమై సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ వేణు కు సమాచారం ఇవ్వగా బియ్యం పరీక్షించి రేషన్ బియ్యం గా నిర్ధారించి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.




## ద్విచక్ర వాహనం అదుపు తప్పి జార?ండ్ రాష్ట్రానికి చెందిన పింటూ సావ్ మృతి

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 25:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలంలో చోటు చేసుకుంది. అడ్డ గూడూరు ఎస్సై డి నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం శాలి గౌరారం మండలం గురజాల నుంచి అడ్డ గూడూరు మండల చౌళ్ళ రామారం మధ్యన రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి ఈ రోడ్డు నిర్మాణ పనుల్లో జార?ండ్ రాష్ట్రానికి చెందిన పింటూ సావ్ (30) తండ్రి గులాబ్ సాబ్ అనే వ్యక్తి హిటాచి డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో తన బైక్ ఏపీ 15 ఎన్ 7818 నెంబర్ గల బైక్ పై వెళ్తూ అడ్డ గూడూరు గ్రామ చివరలో బైకు అదుపు తప్పి ప్రమాదవశాత్తు పక్కన ఉన్న గుంతలో పడి తలకు బలమైన గాయం తగలడం వల్ల అక్కడికక్కడే మృతి చెందాడు ఇట్టి విషయం చుట్టూ పక్కల వ్యవసాయ భూములు గల రైతులు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు.



## ఎన్ ఐటి రూర్కెలా నుండి డాక్టరేట్

# పట్టా పొందిన నర్సంపేట నివాసి కార్తీక్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 25:** వరంగల్ జిల్లా నర్సంపేట కు చెందిన మర్కాల కార్తీక్ రెడ్డి పీహెచ్ డి డిగ్రీలో భాగంగా ఎన్ ఐటి రూర్కెలా ఈఈఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ వెంకటరమణ నాయక్ ప్రొఫెసర్ అనూప్ కుమార్ పాండా పర్యవేక్షణలో సోలార్ ఎనర్జీని గ్రిడ్ కు అనుసంధానం చేస్తూ విద్యుత్తు యొక్క నాణ్యతను పెంచే విధంగా మల్టీ ఫంక్షనల్ సిస్టం ను డెవలప్ చేశారు ఈ పరిశోధనకు గాను ఎన్ ఐటి రూర్కెలా కార్తీక్ రెడ్డి కి పీహెచ్ డి డిగ్రీ ని ప్రధానం చేసింది. ఈయన చేసిన పరిశోధనా ఫలితాలు వివిధ అంతర్జాతీయ జర్నల్స్ లో మరియు సదస్సులలో ప్రచురించబడ్డాయి.ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఐ ఈఈఈ సంస్థ గత సంవత్సరం సింగపూర్ లో నిర్వహించిన ఐ ఈకాన్ అంతర్జాతీయ సదస్సులో తన పరిశోధన ఫలితాన్ని ప్రదర్శించడం జరిగింది. వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొని ఈ సదస్సులో తన ఫలితమైన మల్టీ ఫంక్షనల్ సోలార్ సిస్టం అడాప్టివ్ ఫిల్టరింగ్ కంట్రోల్ స్కీమ్స్ ద్వారా నియంత్రించ బడుతూ చాలా సులువుగా సోలార్ ఎనర్జీని గ్రిడ్ కు అనుసంధానం చేస్తూ విద్యుత్తు నాణ్యతలో ఎదురయ్యే వివిధ సమస్యలను అదిరోహిస్తుందన్నారు. సోలార్ ఎనర్జీ అందుబాటులో లేని సమయంలో కూడా విద్యుత్తు నాణ్యతను పెంచడం ఈ సిస్టం యొక్క ప్రత్యేకత అని తెలియజేశారు. ఈయన చిన్నతనంలోనే తన తల్లి మరణించడంతో ప్రాథమిక విద్యను కొమ్మాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యను నర్సంపేట లోని తన మేనమామ అమ్మమ్మ సహకారంతో జడ్పీ హెచ్ ఎస్ బాలుర హై స్కూల్ లో అభ్యసించడం జరిగింది.తన ముందున్న ధ్యేయం పోస్ట్ డాక్టరల్ ఫెలో గా అత్యున్నత పరిశోధన చేయాలని కోరుకుంటున్నారన్నారు.నర్సంపేట లోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విభాగంలో 10 సంవత్సరాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేసి ప్రస్తుతం బెంగళూరులోని ప్రెసిడెన్సీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. పీహెచ్డీ డిగ్రీ పొందిన సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ప్రెసిడెన్సీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నిస్సార్ అహ్మద్ అధ్యాపక బృందం కార్తీక్ రెడ్డిని అభినందించారు.



## వేం పల్లి లో శివాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 25:** మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో గల శివాలయానికి జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చొరవతో టీటీడీ ద్వారా పది లక్షల రూపాయలు మంజూరు కాగా సోమవారం రోజున కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇట్టి నిర్మాణానికి అవసరమైన నిధులను విడుదల చేయించి నందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి


**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి నవంబరు 25:** మెట్ పల్లిలో సోలార్ పీవీ ఇన్ స్టాల్ టెక్నీషియన్ లో మూడు నెలల పాటు ఉచితంగా అందిస్తున్న ఉపాధి శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని రూరల్ ఇనిస్టిట్యూట్ ఫర్ స్కిల్ ఎంపవర్ మెంట్ (ఆర్ఐఎస్ఈ) మెట్ పల్లి కేంద్ర ప్రతినిధి డీ. మనోహర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కనీస అర్హత ఐటిఐ/డిప్లొమా కలిగి, 18–35 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలను కోరారు. మరిన్ని వివరాలకు సెల్ 9182382500 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు.



## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కలిసిన

# ఎండి సలీం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 25:** జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం ఇటీవలే మక్కా కు వెళ్లి వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ నూ హైదరాబాద్ లోని నారాయణగూడ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మక్కా యాత్ర ముగించుకొని అక్కడి నుండి తీసుకొని వచ్చిన ఎంతో పవిత్రమైన జం జం నీరు ఖర్జూర ప్రసాదాలు అందజేశారు, అందుకు గాను ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ ఎంతో పవిత్రమైన మక్కా నుండి తీసుకువచ్చిన తీర్థప్రసాదాలను స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి.సలీం పాషా ఎగ్గని శ్రీనివాస్ రాష్ట్ర ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు ఎండి.ఇమ్రాన్ ఎడ్ల మహేందర్ ఉన్నారు



## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్దన్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 25:** ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సోమవారం హైదరాబాదు లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆయన నివాసంలో టీ పీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు తో కలసి గోవర్ధన్ మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకానికి కృషి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా నాయకులు కూన రాకేష్, గిరి మహబూబ్, కాంగ్రెస్ పార్టీ ఖతార్ సెల్ అధ్యక్షుడు కారం మారుతి, గోరుమంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కోనుగోలు కేంద్రాల్లో నే సన్న ధాన్యం విక్రయించి ఐదు వందలు బోనస్ పొందాలి

యామాపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి నవంబరు 25:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నే రైతులు సన్న వరి ధాన్యం విక్రయించి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బోనస్ ను పొందాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం యామాపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. సోమవారం మండలం లోని వేముల కుర్తి గ్రామంలో సహకార సంఘం వారి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని రైతులు, స్ధానిక నాయకుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు రైతులు కోనుగోలు కేంద్రాల్లో దొడ్డు వడ్ల తో పాటు సన్న వరి ధాన్యం సైతం విక్రయించాలని ప్రభుత్వం ఇస్తున్న క్వింటాలుకు ధర 2320 తో పాటు బోనస్ ఐదు వందల రూపాయలు వారం లోనే నేరుగా రైతు అకౌంట్ లలో వస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశెట్టి రాజారెడ్డి పుప్పాలనాగేష్ ఎస్కిల శ్రీనివాస్ గుజ్జె తిరుపతి దుంపెట మహేష్ కోటగిరి రాములు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 25:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను సోమవారం హైదరాబాదులోని వారి స్వగృహంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ జిల్లా తాజా రాజకీయ పరిస్థితులపై నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు అడిగి తెలుసుకున్నారు.

ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి సన్నిధానం ఏర్పాటు

## స్వస్తి పుణ్య వచనం అన్న ప్రసాద వితరణ

షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి నవంబరు 25



జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి సేవా సమితి ఇబ్రహీం పట్నం ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వామి దీక్షా పరులు,భక్తుల సహకారం తో సన్నిధానం నిర్మాణం చేసుకున్నారు. స్వస్తి పుణ్య వచనం, పుణ్య దానం చేసుకున్న తర్వాత సన్నిధానం లో గురుస్వామి సౌడల వినోద్ అయ్యప్ప స్వామి పటం ఏర్పాటు చేశారు. కాగ 41 రోజుల పాటు పూజలు నిర్వహించనున్నారు అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో గురుస్వామి బద్దం రాజిరెడ్డి వాల్గోట్ నరేష్ అవుట్ల లక్ష్మణ్, లక్ పతి రెడ్డి వేణు జీవన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నా

# అంబేద్కర్ స్టేడియంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న డీవైఎస్వో శ్రీనివాస్ గౌడ్ ను సస్పెండ్ చేయాలి.







- కోచింగ్ సెంటర్లకు అడ్డాగా అంబేద్కర్ స్టేడియం
- కోచింగ్ సెంటర్లు ఎన్ని డబ్బులు చెల్లించాయో శ్వేతపత్రం విడుదల చేయాలి

ఎఐఎఫ్ బి బండారి శేఖర్ డిమాండ్

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 25:** కరీంనగర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో డీవైఎస్వో శ్రీనివాస్ డబ్బులు తీసుకుని ప్రైవేట్ ఆర్చర్ అకాడమీ కి ఉచితంగా అంబేద్కర్ స్టేడియంలో స్థలం కేటాయించి, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న అకాడమీ నిర్వాహకులకు ఆశ్రయం ఇచ్చిన డీవైఎస్ వో ను సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో డీవైఎస్ వోగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ తన ఇంటి నెం 8-2-65/1, భగత్ నగర్ కరీంనగర్ లో నివాసం ఉంటున్న తన ఇంటి యజమాని కోసం అంబేద్కర్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం వెనుక రెండు నుండి నాలుగు గుంటల స్థలాన్ని ఆర్చరి అకాడమీ కోసం కేటాయించడం దుర్మార్గమని అన్నారు. నగరంలోని వివిధ కోచింగ్ సెంటర్లు అంబేద్కర్ స్టేడియంలో అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్ ను అడ్డగా చేసుకొని ఎలాంటి రుసుములు చెల్లించకుండా కోచింగ్ లు ఇస్తున్నాయని విమర్శించారు. కోచింగ్ సెంటర్ల వద్ద నుండి డివైయస్ఓ అడ్డగోలుగా డబ్బులు తీసుకొని ఈ వ్యవహారానికి తెర లేపారని విమర్శించారు. నగరంలోని కోచింగ్ సెంటర్లకు అంబేద్కర్ స్టేడియం అడ్డగా మారడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఏ కోచింగ్ సెంటర్ నుంచి ఎన్ని డబ్బులు అంబేద్కర్ స్టేడియానికి చెల్లిస్తున్నారో డీవైఎస్ వో ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఒక కోచింగ్ సెంటర్ అర్చరి నిర్వహించుకోవడం కోసం అంబేద్కర్ స్టేడియంలో గల ఇండోర్ స్టేడియం కు లైట్లు అమర్చుకునేందుకు తన ఇంటి యజమానికి అనుమతి ఇచ్చి ఇండోర్ స్టేడియానికి లైట్లు ఏర్పాటు చేయించడం వెనుక ఎన్ని డబ్బులు చేతులు మారినాయో తెలుపాలని అన్నారు. అంతేకాకుండా నగరపాలక సంస్థ వీధి దీపాల నుంచి అక్రమంగా విద్యుత్తు లైన్ ను ఏర్పాటు చేసి ఆర్చరి స్థలం వద్ద లైట్లు ఏర్పాటు చేసిన వారిపై, కోచింగ్ నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు తన ఇంటి యజమానికి అంబేద్కర్ స్టేడియంలో స్థలం కేటాయించడమే కాకుండా విద్యుత్తు చౌర్యానికి పాల్పడి ఆ స్థలం వద్ద కరెంట్ ఏర్పాటు చేసి ఇంటి యజమానికి అంబేద్కర్ స్టేడియాన్ని తాకట్టు పెట్టిన డీవైఎస్ వో శ్రీనివాస్ గౌడ్ పై సమగ్ర విచారణ జరిపించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె. బద్రి నేత పాల్గొన్నారు

## మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన బాలెంల విద్యాసాగర్

శాలువాతో ఘనంగా సన్మానించిన అడ్డ గూడూరు కాంగ్రెస్ నాయకులు

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 25:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలెంల విద్యాసాగర్ మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకురాలు అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన బాలెంల విద్యాసాగర్ మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కు ధన్యవాదాలు తెలుపుతూ, ఎల్లవేళలా ఎమ్మెల్యే కు రుణపడి ఉంటానన్నారు. మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించేందుకు నా వంతుగా కృషి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు

ఈ కార్యక్రమంలో కూరాకుల యాదగిరి, బాలెంల సురేష్ పూల పల్లి భీష్మారెడ్డి బాలెంల జనార్ధన్, బాలెంల మహేందర్ బాలెంల నరేష్ సూర్య కుమార్ పవన్



మల్లేష్,నరేందర్, రవి సోమయ్య, దామోదర్ మహిళా నాయకురాలు దాసరి వీరలక్ష్మి, గుత్త వినోద పసునూరి లక్ష్మి, భూవమ్మ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట కస్తూరిబా బాలికల పాఠశాలలో హెల్త్ క్యాంప్

డాక్టర్ సంధ్యారాణి..

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబర్:25 :** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధి కేశవా పూర్ గ్రామ కస్తూరిబా గాంధి బాలికల గురుకుల విద్యాలయం లో డాక్టర్ సంధ్యారాణి వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 39 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. స్వల్ప జ్వర మున్న ముగ్గురికి ఆర్ డి టి,కిట్స్ ద్వారా మలేరియా మరియు డెంగీ పరీక్షలు నిర్వహించి మందులు అందించారు

ఈ సందర్భంగా విద్యాలయం లోని బాలికలకు డాక్టర్ సంధ్యారాణి హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, చికెన్ గున్యా , మెదడు వాపు, టైఫాయిడ్ జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించారు చేతులు పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ గురించి బయటి తిను బండారాలు జోలికి పోకుండా, మంచి పోషక హార పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకు కూరలు, పాలు, పండ్లు గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్త హీనత రాకుండా ఉంటుందని అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ అరుణ విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ హెల్త్ అసిస్టెంట్ నరేందర్ ఎఎన్ఎం సరళ ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయురాల్లు విద్యాలయ బాలికలు పాల్గొన్నారు




## శివసేన (యూబీటీ) శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రే

**ముంబై:** మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) శాసన సభా పక్ష నేతగా ఆయన కుమారుడు ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. అసెంబ్లీలో ఆ పార్టీ గ్రూప్ నేతతోపాటు పార్టీ చీఫ్ విప్ పదవులను భర్తీ చేశారు. సోమవారం ముంబైలో శివసేన (యూబీటీ) శాసన సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో పార్టీ గ్రూప్ లీడర్గా మాజీ మంత్రి భాస్కర్ జాదవ్, పార్టీ చీఫ్ విప్గా సునీల్ ప్రభు ఎన్నికయ్యారు. శివసేన (యూబీటీ) శాసనసభ్యుల సమావేశం తర్వాత ఆ పార్టీ సీనియర్ నేత అంబాదాస్ దన్వే ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వర్లీ నియోజకవర్గం నుంచి ఆదిత్య ఠాక్రే పోటీ చేశారు. ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన మిలింద్ దేవరాపై 8,801 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే 2019 ఎన్నికల్లో 67,427 ఓట్ల మెజార్టీతో ఆదిత్య ఠాక్రే గెలిచారు. ఈ ఓట్ల మార్జిన్ ఈసారి బాగా తగ్గింది.

## ఒక టైలర్‌కు లక్షల్లో కరెంట్ బిల్లు కరెంట్ బిల్లు రూ.86 లక్షలు.. షాకైన టైలర్

అహ్మదాబాద్: ఒక టైలర్‌కు ఏకంగా లక్షల్లో కరెంట్ బిల్లు వచ్చింది. రూ.86 లక్షలు వచ్చిన విద్యుత్ బిల్లు చూసి అతడు షాకయ్యాడు. ఆందోళన చెందిన అతడు వెంటనే సంబంధిత అధికారులను కలిశాడు. అయితే తప్పుడు మీటర్ రీడింగ్ వల్ల ఈ పొరపాటు జరిగినట్లు వారు గ్రహించారు. గుజరాత్‌లోని వల్సాద్‌లో ఈ సంఘటన జరిగింది. చోర్ గలి ప్రాంతానికి చెందిన అన్సారీ తన బంధువుతో కలిసి టైలరింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. అతడికి సాధారణంగా రూ.2,000 లోపు కరెంట్ బిల్లు వచ్చేది. కాగా, గత నెలలో విద్యుత్ వినియోగానికి గాను ఏకంగా రూ.86 లక్షల మేర పవర్ బిల్లు వచ్చింది. ఇది చూసి అన్సారీ షాక్ అయ్యాడు. ఆందోళన చెందిన అతడు స్థానిక విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ఆ బిల్లు చూపించాడు. మరోవైపు విద్యుత్ శాఖ సిబ్బంది అన్సారీ షాపును సందర్శించారు.


# పోలీసులతో స్థానికుల ఘర్షణ

## రాళ్లు రువ్వడంతో పలువురికి గాయాలు



జమ్మూ: ప్రఖ్యాత వైష్ణోదేవి ఆలయానికి ట్రెక్ మార్గంలో ఆలయ బోర్డు ప్రతిపాదించిన రోప్‌వే ప్రాజెక్టు స్థానికుల్లో అలజడి రేపుతోంది. ఇందువల్ల ఉపాధి కోల్పోతామని ఆందోళన చెందుతున్న స్థానిక దుకాణదారులు, పోనీ సర్వీస్ ప్రొవైడర్లు, కార్మికులు జమ్మూకశ్మీర్‌లోని రియాసి జిల్లా కత్రా బేస్ బేస్ క్యాంపు వద్ద పోలీసులతో సోమవారంనాడు ఘర్షణకు దిగారు. దీంతో ఉద్రికత నెలకొంది. ఈ ఘర్షణలో పలువురు గాయపడ్డారు. తారాకోత్ మార్గ్ నుంచి సాంజి ఛత్ మధ్య రూ.250 కోట్లతో రోప్‌వే ప్రాజెక్టుకు శ్రీ మాతా వైష్ణోదేవి పుణ్యక్షేత్రం బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ రోప్‌వేతో ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు, యాత్రికులకు, ముఖ్యంగా వృద్ధులకు ప్రయోజనం చేకూరుతుందని ఆలయ బోర్డు చెబుతోంది. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల తమ జీవనోపాధి పోతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సాంప్రదాయక మార్గాన్ని బైపాస్ చేస్తూ ఈ ప్రాజెక్టు ఉండటం వల్ల తాము రోడ్లపై పడతామని అంటున్నారు. ఇందుకు నిరసనగా వందలాది మంది దుకాణదారులు, పోర్టర్లు, పోనీ సర్వీస్ ప్రొవైడర్లు బైఠాయింపు నిరసనలు జరుపుతున్నారు. 'భారత్ మాతా కీ జై' నినాదాలు హోరెత్తిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారంనాడు ఆ ప్రాంతం గుండా సీఆర్‌పీఎఫ్ వాహనం వెళ్తుండగా నిరసనకారులు అడ్డుకున్నారు. ఈ ఘర్షణలో వాహనం అద్దం పగలడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీనిపై రియాసి సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిస్థితి సవాలుగా నిలవడంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. సమస్య పరిష్కారానికి నిరసనకారులతో అధికారులు మంతనాలు సాగిస్తున్నట్టు తెలిపారు. కాగా, ప్రతిపాదిత ప్రాజెక్టును ఉపసంహరించుకోవాలని, దాని వల్ల ప్రభావితమయ్యే కుటుంబాలకు సరైన పరిహారం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న నిరసనకారులు 72 గంటల సమ్మెకు పిలుపునిచ్చారు. అనంతరం మరో రోజు నిరసన కార్యక్రమాన్ని పొడిగించారు. కత్రాలో రోప్‌వే ప్రాజెక్టును తాము అనుమతించేది లేదని, మూడేళ్లుగా దీనికి వ్యతిరేకంగా తాము పోరాటం చేస్తున్నామని, గతంలో తమకు ఇచ్చిన హామీలను విస్మరించి ఇప్పుడు రోప్‌వే ప్రాజెక్టుతో ఆలయ బోర్డు ముందుకు వెళ్తోందని షాప్‌కీపర్స్ అసోసియేషన్ నేత ప్రభాత్ సింగ్ తెలిపారు.

# మంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు



నేటి నుంచి ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభంలో మీడియాతో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. 'ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు.

**ఈ సమావేశాలు ప్రత్యేకమైనవి**

దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు.

గందరగోళం సృష్టిస్తున్నారని మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. శీతాకాల సమావేశాలు కావడంతో వాతావరణం చల్లగా ఉంటుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. విపక్షాలపై విరుచుకుపడిన ప్రధాని మోదీ, కొద్దిమంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రస్తావించారు. ఆ వ్యక్తులు తమ బాధ్యతలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని ప్రధాని మోదీ అన్నారు.

16 బిల్లుల జాబితా సిద్ధం

వారు పార్లమెంటులో చర్చకు అనుమతించరు. పార్లమెంటు కార్యకలాపాలను ఆపడమే వారి సొంత లక్ష్యమని ఎద్దేవా చేశారు ప్రధాని మోదీ. కానీ దేశ ప్రజలు వారి ప్రవర్తనను పట్టించుకోరని, సమయం వచ్చినప్పుడు ప్రజలు వారిని శిక్షిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పార్లమెంటులో ఆరోగ్యకరమైన చర్చ జరగాలని సూచించారు. సాంప్రదాయం ప్రకారం సమావేశాల మొదటి రోజు, ప్రధాని మోదీ పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రసంగించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభలు, లోక్‌సభ, రాజ్యసభల 19-9 సమావేశాలు జరుగుతాయి. వక్ఫ్ (సవరణ) బిల్లుతో సహా 16 బిల్లుల జాబితాను ప్రభుత్వం సెషన్‌లో పరిశీలనకు సిద్ధం చేసింది. లోక్‌సభలో ఎనిమిది, రాజ్యసభలో రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రతిపక్షాల అభ్యంతరం

ఈ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేందుకు ప్రయత్నిస్తుంది. గత సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు ఇందులో ఉన్నాయి. కానీ వాటిని పాస్ చేయలేకపోయారు. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ ఆమోదం పొందిన ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. అనేక ముఖ్యమైన బిల్లులపై కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గందరగోళంగా మారే ఛాన్స్ ఉంది.

## ఢిల్లీలో ఆంక్షలు సడలించేందుకు 'సుప్రీం' నిరాకరణ

### విద్యాసంస్థలు ప్రారంభించాలని అడ్వైజ్



దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఎన్‌సీఆర్ పరిధిలో కాలుష్యం కట్టడికి అమలు చేస్తున్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-4 ఆంక్షలను సడలించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. గాలి నాణ్యత మెరుగుపడే వరకు ఆదేశాలు జారీ చేయలేమని స్పష్టం చేసింది. యాక్షన్ ప్లాన్-4 అమలుతో నిర్మాణరంగంలో కార్మికులు పనులు కోల్పోయారు. ఈ క్రమంలో వారికి ఊరట కలిగించేందుకు సెస్‌ను ఉపయోగించాలని ఎన్‌సీఆర్ పరిధిలోని రాష్ట్రాలకు సూచించింది. చాలామంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందడం లేదని.. ఆన్‌లైన్ విద్యలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున విద్యాసంస్థలను పునః ప్రారంభించే అంశాన్ని పరిశీలించాలని సుప్రీం కోర్టు కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌కి సూచించింది. ఢిల్లీలో వాయు నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. అయితే, చాలాప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువగా నమోదవుతున్నది. కాలుష్యం నేపథ్యంలో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 12వ తరగతి వరకు అన్ని పాఠశాలలను మూసివేశారు. ప్రత్యామ్నాయంగా ఆన్‌లైన్ తరగతులను నిర్వహించేందుకు అవకాశం కల్పించారు. ఇటీవల ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. కాలుష్యానికి పొగమంచు కూడా తోడుకావడంతో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ఈ క్రమంలో జనం శ్వాస తీసుకునేందుకు సైతం ఇబ్బందిపడ్డారు. కాలుష్యం నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవిస్..



మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు ముమ్మరం చేశారు. ఇదిలా ఉంటే మహాయుతిలో సీఎం పదవికి సంబంధించి పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం దేవేంద్ర ఫడ్నవీస్‌ను సీఎం చేసేందుకు అజిత్ పవార్ వర్గానికి చెందిన ఎన్సీపీ అంగీకరించింది. ఆదివారం జరిగిన సమావేశంలో దేవేంద్ర ఫడ్నవీస్‌ను సీఎం చేసేందుకు అజిత్ పవార్‌తో పాటు ఆయన ఎమ్మెల్యేలంతా మద్దతు పలికినట్లు సమాచారం. అయినప్పటికీ షిండే శిబిరంలోని వారి ఎమ్మెల్యేలు ఇప్పటికీ సీఎంగా ఏక్‌నాథ్ షిండే ఉండాలని కోరుకుంటున్నారు. ఎందుకంటే లాడ్లీ బ్రాహ్మణ యోజనను సీఎం ఏక్‌నాథ్ షిండే ప్రారంభించారు. ఇది మహాయుతికి మంచి ప్రయోజనం చేకూర్చిందని భావిస్తున్నారు.

**షిండే వర్గం సీఎం పదవిని డిమాండ్ చేస్తోంది**

ఏక్‌నాథ్ షిండే సీఎం కావడం వల్ల బీఎంసీ ఎన్నికల్లోనూ, ఇతర మున్సిపల్ ఎన్నికల్లోనూ లాభదాయకంగా ఉంటుందని షిండే క్యాంపు అభిప్రాయపడింది. అదే సమయంలో బీజేపీకి అత్యధిక సీట్లు వస్తాయని, అందుకే దేవేంద్ర ఫడ్నవీస్‌ను బీజేపీ వైపు నుంచి సీఎం చేయాలని బీజేపీ నేతలు కోరుతున్నారు. అయితే ఈరోజు మహాకూటమి పార్టీల నేతలు దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్నాథ్ షిండే, అజిత్ పవార్ ఢిల్లీకి వెళ్లి అక్కడ అమిత్ షా, జేపీ నడ్డాలను కలవనున్నారు.

**ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములా**

ఈ క్రమంలో మహారాష్ట్రలో ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములా మళ్లీ రిపీట్ కావచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం. దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయం. ఫడ్నవీస్‌ను సీఎం చేయడానికి మహాయుతిలో అజిత్ గ్రూపు నుంచి ఎలాంటి అభ్యంతరం లేదు. అయితే ఈరోజు ఫడ్నవీస్, షిండే, అజిత్ పవార్ ఢిల్లీకి వెళ్లవచ్చు. ఫడ్నవీస్ సీఎం అయితే ఏకనాథ్ షిండే, అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులు కావచ్చని అంటున్నారు. అంటే ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల పాత ఫార్ములానే అమలు చేసే అవకాశం ఉంది.

**నేడు ఢిల్లీలో సమావేశం**

ఏక్‌నాథ్ షిండేకు డిప్యూటీ సీఎం, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వంటి భారీ పోర్ట్‌ఫోలియో ఇవ్వవచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం. అలాగే ఆయన పార్టీ కోటాలో 10 నుంచి 12 మందికి మంత్రి పదవులు రావచ్చు. అదే సమయంలో అజిత్ పవార్‌కు డిప్యూటీ సీఎం పదవితో పాటు ఆర్థిక శాఖ కూడా దక్కుతుంది. దీంతో పాటు దాదాపు 10 మంత్రి పదవులు కూడా ఆయన పార్టీ ఖాతాలోకి చేరే ఛాన్స్ ఉంది.

**మరోసారి సీఎం పదవి**

ఇది కాకుండా బీజేపీ కోటాలో దాదాపు 20-22 మంత్రి పదవులు రానున్నాయి. అయితే సీఎం షిండే లాడ్లీ బ్రాహ్మణ పథకం తీసుకొచ్చి రెండున్నరేళ్లు మంచి పని చేశారని, కాబట్టి మొదట్లో ఆయనకు మరోసారి సీఎం పదవి దక్కాలని షిండే శివసేన కోరుతోంది. ఇప్పుడు ఏకనాథ్ షిండే, అజిత్ పవార్ తమ తమ పార్టీల నాయకులుగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత బీజేపీ అగ్రనాయకత్వంతో మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నేతల సమావేశం జరగనుంది. ఆ తర్వాత సీఎం పేరును అధికారికంగా ప్రకటించనున్నారు.

## మిడ్ డే మీల్స్ ఏజెన్సీ ల వంటల పోటీల్లో మూడోవ బహుమతి పొందిన శైలజా అంకుష్






**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 25:** జగిత్యాల జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మిడ్ డే మీల్స్ ఏజెన్సీ ల వంటల పోటీల్లో జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన సిసిహెచ్ (కుక్ కం హెల్పర్) లు పాల్గొన్నారు ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి జగిత్యాల ఎంపిడివో రమాదేవి లు వివిధ మండలాల ఎంఈవో లు పాల్గొన్నారు ఈ పోటీల్లో విజేతలకు డిఇఓ జగన్ మోహన్ రెడ్డి ఎంపిడివో రమాదేవి ల చేతుల మీదుగా మొదటి బహుమతి పొందిన జగిత్యాల పట్టణ మిడ్ డే మీల్స్ ఏజెన్సీ కు రెండవ బహుమతి పొందిన పెగడపల్లి మండల కేంద్రంలో ఏజెన్సీ కు మూడోవ బహుమతి పొందిన భీమారం మండలంలోని మన్నె గూడెం జెడ్పిహెచ్ఎస్ కు చెందిన ఏజెన్సీ కార్మికురాలు కోయిల్ కర్ శైలజా అంకుష్ లు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా మన్నె గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమారం మండల ఇంచార్జి ఎంఇఓ మధుసూధన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు గుర్రాల హరి కృష్ణ లక్ష్మి నారాయణ శశాంక్ బాలకిషన్ చంద్రశేఖర్ పాషా లు మూడోవ బహుమతి పొందిన శైలజా అంకుష్ కు అభినందనలు తెలియజేశారు.

## రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం....

- ఫాం హౌస్ టూ సచివాలయం పరిపాలన కొనసాగుతుంది
- రైతులకు నమ్మకం కలిగించేలా మార్కెట్ కమిటీ పనిచేయాలి



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి నవంబరు 25:** రైతును రాజుగా చేయడమే తమ ప్రభుత్వ విధానమని, రైతులకు నమ్మకం కలిగించేలా మార్కెట్ కమిటీ పని చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం నాడు హుజురాబాద్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇటీవల కేటీఆర్ చేసిన ట్వీట్ పై స్పందించారు ప్రణవ్,తాను ప్రజల పక్షాన పోరాడే వ్యక్తి నని సకాలంలో సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంచకుండా రీల్స్ చేస్తూ టైంపాస్ చేసే ఎమ్మెల్యేకు పేద ప్రజల కష్టాలు ఏం తెలుసని అన్నారు. ఉపఎన్నిక సమయంలో ఇక్కడ పోటీ చేసి ఓడిపోయిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ చేత చెక్కులను ఎలా పంపిణీ చేశారని ప్రశ్నించారు. తాను ఓడినా పేద ప్రజల పక్షాన ఉంటానని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు తాను అండగా ఉంటారని తెలిపారు.

## హయత్ నగర్ సర్కిల్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు

## -మొద్దు నిద్రలో అధికారులు

**అక్రమ నిర్మాణాల వద్ద అందిన కాడికి దండుకుంటున్న చైన్ మెన్లు**

**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి నవంబరు 25** హయత్ నగర్ సర్కిల్ లోని మన్సూరాబాద్ సహారా రోడ్ లో యదేచ్ఛగా కొనసాగుతున్న అనుమతి లేని సెల్లార్ అక్రమ నిర్మాణం సదురు నిర్మాణ దారుడు జి ప్లస్ టు అనుమతి తీసుకుని ఐదు అంతస్తులు అక్రమంగా యదేచ్ఛగా నిర్మిస్తున్నా అధికారుల దృష్టికి రాకపోవడం ఆశ్చర్యంగా ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. అలాగే నాగోల్ లోని మమతా నగర్ స్ట్రీట్ నెంబర్ 3 లో జి ప్లస్ టు అనుమతి తీసుకుని ఐదు అంతస్తులు నిర్మిస్తున్న మరో అక్రమ నిర్మాణ దారుడు. ఈ బడా అక్రమ నిర్మాణాలకు స్వయం గా కింది స్థాయి సిబ్బంది చైన్ మెన్లు సహకరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు ఇలాంటి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అంటున్నారు. పై అధికారులకు తెలియకుండా కిందిస్థాయి సిబ్బంది చైన్ మెన్లు అక్రమ నిర్మాణాల వద్ద భారీగా దండుకుంటున్నారని విమర్శిస్తున్నారు . ఒక మామూలు పేదవాడు చిన్న ఇల్లు నిర్మించు కుంటుంటే ఎలాంటి నోటీసు ఇవ్వకుండా హడావిడి గా వచ్చి జెసిబిలతో నేల మట్టం చేసే అధికారులకు బడా బాబుల అక్రమ నిర్మాణాలు కనబడవా అని, బడా బాబుల నిర్మాణాల జోలికి వెళ్ళరని అధికారుల ప్రతాపం మొత్తం మామూలు పేదవాడి మీదనే చూయిస్తారని స్థానిక ప్రజలు ఆగ్రహిస్తున్నారు అక్రమ నిర్మాణ దారుల వద్ద కింది స్థాయి సిబ్బంది చైన్ మెన్లు భారీగా దండుకొని వారికి బయట కలరు వేసుకొని లోపల పని చేసుకోండి అంటూ ఉచిత సలహాలు కూడా ఇస్తున్నారంటూ గుసగుసలాడుకుంటున్నారు. ఇంత పెద్ద భారీ అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారికి, కమిషనర్ కు తెలిసే జరుగుతున్నాయా లేక తెలియక జరుగుతున్నాయా అనేది ప్రశ్నార్థకం..? ఇప్పటికైనా కిందిస్థాయి సిబ్బంది చైన్ మెన్లు అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా అనుమతి లేని అక్రమ నిర్మాణాలను గుర్తించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి మునిసిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడకుండా అక్రమ నిర్మాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు